# తొలి వెలుగు

బుధవారం,
08 డిసెంబర్ 2021

www.tolivelugu.com

హైదరాబాద్ | తెలుగు డిజిటల్ న్యూస్‌పేపర్ (కాంప్లిమెంటరీ కాపీ)


## వర్క్ ఫ్రం హోం..చట్టం!




ఢిల్లీ, తొలివెలుగు:

కరోనా మహమ్మారి కొత్త రూపంలో బుసలు కొడుతున్నవేళ కేంద్రం కీలక నిర్ణయం వైపుఅడుగులువేస్తోంది.వర్క్ ఫ్రం హోంకు చట్ట బద్ధత కల్పిం చేందుకు పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టనుంది. అయితే, వర్క్ ఫ్రం హోం ఏయే రంగాలకు అనుకూలంగా ఉంటుంది,దీని వలన కలిగే ప్రయోజనాలు ఎలా ఉంటాయనే పలు అంశాలను అంచనా వేసేందుకు ఒక కన్సల్టెన్సీ సంస్థ ద్వారా ప్రభుత్వం అద్యాయనం చేయనున్నట్టు తెలుస్తుంది.వర్క్ ఫ్రం హోం చేసే ఉద్యోగుల విషయంలో సంస్థల యాజ మాన్యాలు ఎలాంటి గైడ్ లైన్స్

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## చందమామపై..పూరిల్లు!



బీజింగ్,తొలివెలుగు:చైనారోవర్ యుటు-2 చంద్రుడి ఉపరితలంపై ఓ నిర్మాణాన్ని గుర్తించింది.క్యూబ్ ఆకారంలో ఉన్నదాన్ని మిస్టరీ హట్‌గా చెబుతోంది.చందమామపై వాన్ కర్మాన్ బిలంలో మట్టి నమూనాలు సేకరిస్తున్న సమయంలో అక్కడి నుంచి 80 మీటర్ల దూరంలో ఈ నిర్మాణం కనిపించిందట.నవంబర్ లోనే దీన్ని గుర్తించిన చైనానేషనల్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్..ఇది గ్రహాంతర వాసులు కట్టిన ఇల్లా. లేక చంద్రుడిపై పరిశోధనలకు ఇంతకు ముందు ఎవరైనా పంపిన స్పేస్ క్రాఫ్టా అనేది పరిశోధిస్తున్నట్లు తెలిపింది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## కొరడాతో కొట్టిస్తా!

### కమలం గూటికి మల్లన్న

అవినీతి సర్కార్ అంతమే పంతం
అమరుల సాక్షిగా.. పోరు బాట
ప్రపంచంలోనే మోసకారి కేసీఆర్
కేసులు పెడితే భయపడతానా..!



ఢిల్లీ, తొలివెలుగు:

ప్రముఖ జర్నలిస్ట్ తీన్మార్ మల్లన్న బీజేపీ గూటికి చేరారు. ఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో తెలంగాణ ఇంఛార్జ్ తరుణ్ చుగ్ ఆయనకు పార్టీ కండువా కప్పి..సభ్యత్వాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్, ఎంపీ అరవింద్ సహా పలువురు నేతలు పాల్గొన్నారు.అనంతరం మీడియాతో మాట్లాడిన మల్లన్న.. తాను తీసుకుంది సభ్యత్వ రసీదు కాదని.. 15 మీటర్ల తాడని చెప్పారు.దాంతో తెలంగాణ అమరవీరుల స్థూపానికి కేసీఆర్, కేటీఆర్, కవిత, హరీశ్ రావును కట్టేస్తానన్నారు.అమరవీరుల తల్లిదండ్రులను పిలిచి కొరడాతో కొట్టిస్తానని చెప్పారు. తనపై 38 కేసులు పెట్టారని..

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# ఫినిక్స్.. ఫినిష..

## • తొలివెలుగు దెబ్బకు.. తోకముడిచింది

అక్రమనిర్మాణాల్లో బోర్డుల తొలగింపు
ఐకియా పక్కన.. గుట్టుచప్పుడు కాకుండా!
తేలుకుట్టిన దొంగల్లా ఫినిక్స్ బాసులు
హైదరాబాద్ కాస్ట్ లీ ఏరియాల్లో..
ఫినిక్స్ భూకబ్జాలపై 8వరుస కథనాలు
అధికారంలో ఉన్నవాళ్లకు..సురేష్ చుక్కపల్లి జై!
వాళ్లనూ.. గులాబీనోట్లతో కొన్నసురేష్!
ఋకీల రేంజ్‌లో ఫిక్సింగ్ చేసే ఫినిక్స్
తొలివెలుగు కథనాలతో ఆటలు సాగవని అర్థమై..!









తొలివెలుగు క్రైంబ్యూరో,హైదరాబాద్: లక్షల కోట్ల ప్రజాధనం..ఎకరం కోట్లలో పలికే ఏరియాల్లో దందాలు..కాగితాల్లోని లొసుగులు, అధికారపార్టీ ముసుగులు..ఇంకా తమ చెప్పుచేతుల్లో ఆడే అధికారులు..ఇదే ఫినిక్స్ భూమాయాజాలం.ఇన్నాళ్లూ ఆడింది ఆటగా సాగిన ఫినిక్స్ భూఫిక్సింగ్ దందాను, తొలివెలుగు పరిశోధనాత్మక కథనాలతో ..అదికూడా వరుసగా ఎనిమిది విశ్లేషణాత్మక కథనాలతో వెలుగులోకి తెచ్చింది.ఎక్కడెక్కడ ఏయే జీవోలను ఉల్లంఘించారు..ఏయే పేపర్లను ఎలా తారుమారు చేశారు..చట్టాలను చుట్టాలుగా మార్చుకుని..వాటిలోని లొసుగులను తమకు అనుకూలంగా ఎలా మలుచుకున్నారు..ఐఏఎస్ లను "అయ్యా" ఎస్ అనేలా ఎలా తర్ఫీదు ఇచ్చారు. వేరే భూములపై వచ్చిన కోర్టు తీర్పులను తమకు అనుకూలంగా అర్థాలు చెప్పుకొని ఎంతెంత దోచారు..అధికారాన్ని,అధికారులను గులాబీనోట్ల మాటున ఎలా అడ్డుపెట్టుకున్నారు..ఇలా ప్రతీ వివరాన్ని ఫోటోలతో సహా తొలివెలుగు కథనాలు ప్రచురించేసరికి ఫినిక్స్ స్కామ్ స్టర్ల దిమ్మతిరిగిపోయింది. దెబ్బకు ఐకియా పక్కన ఉన్న అక్రమనిర్మాణాల్లో తమపేరుతో ఉన్నఫ్లెక్సీలన్నీచింపేశారు. అసలు ఫినిక్స్ భూదందా తొలివెలుగు దృష్టికి రాగానే..గచ్చిబౌలిలోని ఐకియా పక్కనే ఉన్న42ఎకరాల్లో మొదటగా 6 ఎకరాల్లో ఎలా పనులు ప్రారంభించింది..ఎలాంటి అనుమతులు లేకుండా, 5వేల కోట్ల భూమిని ఎలా అప్పగించారు. అందుకు ఎ.పి. మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి, చిన్నదొర బినామి అని చెప్పుకునే భోగి శ్రీధర్ రావు,అడిషనల్ అడ్వకేట్ జే.రామచంద్రరావు,చుక్కపల్లి సురేష్ కుటుంబం ఏమేం నిర్వాకాలు చేసి, విలువైన భూములను ఎంత అద్భుతంగా కొట్టేశారో కళ్లకు కట్టినట్లు వ్రాసి చూపించాం.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఇదేనా బాధ్యత..?

ఢిల్లీ, తొలివెలుగు:కేంద్ర ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని టీఆర్ఎస్ ఎంపీలు ఆరోపించారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన నేతలు.. కేంద్రం తీరుకు నిరసనగా శీతాకాల సమావేశాలను బాయ్ కాట్ చేస్తున్నామని తెలిపారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఎఫ్సీఐ నిర్లక్ష్యం వహిస్తోందని అన్నారు ఎంపీ కేశవరావు. రబీలో పూర్తిగా ఉప్పుడు బియ్యమే వస్తుందన్న ఆయన.. ధాన్యం విరిగిపోయి నూకగామారుతుందనివాటిని బాయిల్డ్‌రైస్‌గామారుస్తామనివివరించారు. తెలంగాణ రైతుల బాధను కేంద్రం పట్టించుకోవడం లేదని అన్నారు నామా నాగేశ్వరరావు. అన్ని రకాలుగా తాము పోరాటం చేశామని.. కానీ.. కేంద్రం పట్టించుకోవడం లేదని చెప్పుకొచ్చారు. ఏడు రోజులుగా

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## మళ్లీ వాన..



హైదరాబాద్,తొలివెలుగు: తెలంగాణలో నేటి నుంచి రెండురోజుల పాటు వర్షాలు కురిసేఅవకాశం ఉన్నట్టు వాతావరణశాఖ తెలిపింది.ఈశాన్య రాష్ట్రాల నుంచి వీస్తున్న గాలులు తెలంగాణ వైపు తక్కువ ఎత్తులో ఉండటంతో.. బుధ,గురు వారాల్లో ఓ మోస్తారు వర్షాలు కురుస్తాయని తెలిపింది. రాష్ట్రంలో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఆంధ్రా లబ్‌డబ్‌లో.. అన్నీ చిత్రాలు

హైదరాబాద్, తొలివెలుగు: తెలంగాణ గుండె చప్పుడు ఉంది కానీ.. ఈ ఆంధ్రా గుండె చప్పుడు ఏంటని ఆశ్చర్యపోతున్నారా? అక్కడే ఉంది అసలు సంగతి.నిన్నటిదాకా తెలంగాణ గుండె చప్పుడు వినిపించిన అధికారపార్టీ ఛానల్ బాధ్యతలను తాజాగా ఆంధ్రా వారికి అప్పచెప్పడంతో తెలంగాణ వాదులు దానిని ఆంధ్రా గుండె చప్పుడు అనే పిలవాలని అంటున్నారు. దానికి గల కారణాలను కూడా వివరిస్తున్నారు. బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ఆ ఛానల్‌లో చిత్ర విచిత్రాలు జరుగుతున్నాయట. కంటెంట్ ఎడిటర్,సీఈఓలు తమదైన స్టయిల్ లో పనితనాన్ని చూపిస్తున్నారని.. వారి పనితనానికి యాంకర్లు కూడా బెంబేలెత్తిపోతున్నారని అక్కడ పనిచేసే ఉద్యోగస్తులు గుసగుసలాడుకుంటున్నారు.సదరు

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఫిబ్రవరిలో..థర్డ్ వేవ్!

ఢిల్లీ, తొలివెలుగు: కరోనా కొత్త వేరియంట్ ఒమిక్రాన్ ప్రపంచ దేశాలను గజగజలాడిస్తోంది. భారత్‌లో కూడా ప్రతిరోజూ కొత్త కేసులు నమోదవుతున్నాయి. దీంతో అటు కేంద్ర ప్రభుత్వం ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు అలర్ట్ అయ్యాయి.దేశంలో ఈ మహమ్మారి వ్యాప్తిపై పలు అంచనాలు బయటకు వస్తున్నాయి.భారత్ లో కరోనా థర్డ్ వేవ్ ఉంటుందని..ఒమిక్రాన్ రూపంలోనే అది ప్రజలపై పడగెత్తుతుందని ఓ అధ్యయనంలో తేలింది. ఐఐటీ సైంటిస్ట్ మనీంద్ర అగర్వాల్ మ్యాథ్ మెటికల్ ప్రొజెక్షన్‌లో చేసినఈ అధ్యయనంలో కరోనా

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## మీరు మారకపోతే..
## మిమ్మల్ని మార్చేస్తా..

### బీజేపీ ఎంపీలకు మోడీ వార్నింగ్



ఢిల్లీ, తొలివెలుగు:ప్రధాని మోడీ మరోసారి బీజేపీ ఎంపీలకు క్లాస్‌పీకారు. పార్లమెంట్ సమావేశాలుకు హాజరుకాని ఎంపీలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. "మీరు తీరు మార్చుకోకపోతే.. మార్పులు తప్పవు" అని బీజేపీ పార్లమెంటరీ సమావేశంలో స్పష్టంచేశారని తెలుస్తోంది. ఇలా క్లాసులు తీసుకోవడం మోడీకి కొత్త కాక పోయినప్పటికీ..ఈసారికాస్తడోస్ పెంచారని సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. చిన్న పిల్లలకు

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# టీఆర్ఎస్ వాకౌట్ వెనుక కుట్ర

ఈడీ నజర్‌తో మెత్తబడిన కేసీఆర్
బీజేపీ, టీఆర్ఎస్ మధ్య పెద్ద డీల్
ల్యాండ్ ఇష్యూలో కేటీఆర్ హస్తం
వాకౌట్ అందుకేనన్న రేవంత్



ఢిల్లీ, తొలివెలుగు:

నిజాం వారసుల కంటే కేసీఆర్ వారసులే శ్రీమంతులు అయ్యారని ఆరోపించారు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి. టీఆర్ఎస్ ఎంపీలు ఢిల్లీలో నాటకాలు ఆడుతున్నారని.. తాను ముందుగా చెప్పినట్లే వాకౌట్ చేశారని చెప్పారు. అయితే దీనికి మోడీ, కేసీఆర్ మధ్య జరిగిన ఒప్పందమే కారణమని వివరించారు. "ముఖ్యమంత్రి గత ఢిల్లీ పర్యటనలో ఢిల్లీపై దండయాత్ర, అగ్గిపుట్టిస్తానని ఖాళీ చేతులతో వెళ్ళారు. ఏమీ చేయకుండా ఫాంహౌస్‌లో పెగ్గు తాగి పడుకున్నారు. గత రెండు నెలల నుంచి రైతులు రాష్ట్రంలో అష్టకష్టాలు పడుతున్నా రు. రోజూ నలుగురు, ఐదుగురు రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నా రు. కేసీఆర్ పర్యటనలో ఏం చేశారో ఇప్పటివరకు చెప్పలేదు. తెలంగాణలోవరిసమస్యతీరిందా? కేంద్రంఏమైనానిర్ణయంతీసుకుందా? హామీ ఇచ్చిందా? మరి.. శీతాకాల సమావేశాలను ఎంపీలు ఎందుకు వాకౌట్ చేసినట్లు. ఢిల్లీలో పోరాడకుండా గల్లీకి ఎందుకువెళ్తున్నట్లు" అని ప్రశ్నించారు రేవంత్. చనిపోయిన రైతు కుటుంబాలకు




**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## కేసీఆర్‌లో భయం ఎక్కువైంది..!



వనపర్తి, తొలివెలుగు:కేసీఆర్‌కు మంత్రులు గడ్డిపోసతో సమానమని విమర్శించారు బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్.ప్రజలమీద, ప్రజాస్వామ్యం మీద కేసీఆర్‌కు విశ్వాసం లేదన్నారు. అందుకే నియంతృత్వ ప్రభుత్వాన్ని ఒడిద్దామని ప్రజలకుపిలుపునిచ్చారు.ప్రజాస్వామ్యప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుందామన్నారు. డబ్బులు పంచేవాడు నాయకుడు కాదన్న ఆయన.. ఎవరికాళ్ళ మీదవారు నిలబడేలా చేయడమే నిజమైన నాయకత్వమని చెప్పారు. వనపర్తి జిల్లా బీజేపీ శిక్షణా కార్యక్రమాలకు హాజరైన సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు ఈటల. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ అయితే మద్దతు ఇచ్చింది బీజేపీ అని చెప్పారు రాజేందర్.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

తొలి వెలుగు www.tolivelugu.com

బుధవారం, 08 డిసెంబర్ 2021

## అధికారమదం చూపిస్తే..?

రాజమండ్రి, తొలివెలుగు: అధికార పార్టీలో ఉన్నాం కదా..ఎవడేం చేస్తాడులే అన్నఅహంకారంతో మహిళా అధికారిని ఇష్టం వచ్చినట్లు తిట్టాడు ఓ వైసీపీ నేత.చివరకు పోలీసుల ఎంట్రీతో కటకటాలు లెక్కపెట్టాల్సి వచ్చింది. తూర్పు గోదావరి జిల్లా అయినవిల్లి మండలం లోని నల్లచెరువు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వాసంశెట్టి తాతాజీ తన స్థాయి మరిచిపోయి రెచ్చిపోయాడు. మహిళలను గౌర వించాలనే ఇంగిత జ్ఞానం లేకుండా ఎంపీడీవో విజయతో అసభ్యకరం గా ప్రవర్తించాడు.జెడ్పీటీసీకి ప్రోటోకాల్ పాటించటం లేదు.మేం చెప్పినట్లు వినకపోతే చీరేస్తామంటూ బూతుపురాణం మొదలు పెట్టాడు.కార్యాలయంలో ఉన్న సిబ్బంది ఆపడానికి ప్రయత్నం చేసినా పట్టంచుకోలేదు. తీవ్ర పదజాలంతో తిట్టాడు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## రంగు పడింది!

అమరావతి,తొలివెలుగు: బస్సుల రంగుల విషయంలో ఏపీఎస్ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది.పల్లెవెలుగు బస్సులకు రంగులు మార్చాలని నిర్ణయించిన ఈ సంస్థ పసుపు రంగును తొలగించాలని ఆదేశాలు జారీ చేసింది.అన్నిజిల్లాలలోని పల్లె వెలుగు బస్సులకు రంగులు మార్చాలని ప్రధాన కార్యాలయం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి.ప్రస్తుతంపల్లెవెలుగు బస్సులకు ఆకుపచ్చ, పసుపు, తెలుపు, నలుపు రంగులు ఉన్నాయి.వీటిలో పసుపు రంగును తొలగించి.. దానికి బదులు గచ్చకాయ రంగును వేయనున్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఇంకా భయం పోలేదు!

ఢిల్లీ, తొలివెలుగు: ఇండియాలో కరోనా కేసులు కాస్త తగ్గుముఖం పట్టాయి.గడిచిన24గంటల్లో కొత్తగా6,822 కేసులు నమోదయ్యాయి. తాజా గణాంకాల ప్రకారం మొత్తం దేశంలో 95,014 కేసులు ఉన్నాయి.ఇదే సమయంలోకరోనాతో 220 మంది మృతి చెందారు. దీనితో హోమొత్తం మరణాలు సంఖ్య 4,73,757 కి పెరిగింది. గడిచిన 24 గంటల్లో 10,004 మంది కరోనా నుంచి కోలుకుని డిశ్చార్జ్ అయ్యారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఇకపై.. గుట్కాపాన్ మసాలా బంద్

అమరావతి,తొలివెలుగు:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.మంగళవారం నుంచి గుట్కాపాన్ మసాలా తయారీ, విక్రయాల నిషేధిస్తున్నట్లు ఏపీ ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రంలో మంగళవారం నుంచి ఏడాది పాటు గుట్కా పాన్ మసాలా పొగాకు పదార్థాల తయారీ పంపిణీ విక్రయాలను నిషేధించింది. ఈ మేరకు హోకుటుంబ సంక్షేమ,ఆహార భద్రత శాఖ కమిషనర్ కాటమనేని భాస్కర్ ఉత్తర్వులు జారీ చేశారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## త్వరలో పాలిటిక్స్‌కు గుడ్‌బై!

అమరావతి,తొలివెలుగు: 2024 తరువాత రాజకీయాలకు దూరంగా ఉంటానని ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు వెల్లడించారు. ఏపీలో బీజేపీ ప్రతిపక్ష పాత్ర సమర్థవంతంగా పోషిస్తోందని అన్నారాయన.ప్రభుత్వం అవినీతిని ప్రోత్సహిస్తోందని...చిత్తూరు,కడప జిల్లాల్లో ఎర్రచందనం స్మగ్లింగ్ విపరీతంగా జరుగుతోందని ఆరోపించారు. ఓ జిల్లా ఎస్పీకి స్మగ్లర్లు నెలకు రూ.5 కోట్లు ఇస్తున్నారని అన్నారు.అయినా ప్రభుత్వానికి పట్టింపు లేదని విమర్శించారు.18 రాష్ట్రాల్లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఏకైక పార్టీ బీజేపీ అని చెప్పారు సోము వీర్రాజు.బీజేపీకి పాలించే సత్తా ఉందన్న ఆయన..వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో అవకాశం ఇవ్వాలని ఏపీ ప్రజలను కోరారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## సర్పంచ్ ఒక్కడికే చెక్‌పవర్

విజయవాడ, తొలివెలుగు: ఏపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని,సర్పంచ్‌లకు వచ్చిన వేల కోట్ల రూపాయల నిధులను సెక్యూరిటీగా చూపించి అప్పులు తెచ్చుకుంటోందని ఆంధ్రప్రదేశ్ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ ఆరోపించారు. రాబోయే 15వ ఆర్థిక సంఘం నిధులను సర్పంచ్‌ల పేరిట బ్యాంకులలో వేయాలని కేంద్రం తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. ఇది సర్పంచ్‌లు చేసిన ఉద్యమం ఫలితమేనని చెప్పారు.పంచాయతీ సెక్రటరీలకు సర్పంచ్‌లతో పాటుగా జాయింట్ అకౌంట్ ఇవ్వకూడదన్నారు రాజేంద్ర ప్రసాద్. సర్పంచ్ ఒక్కనికే హోచెక్ పవర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## పెండింగులో 1600 కోట్ల బిల్లులు

విజయవాడ, తొలివెలుగు: ఉద్యోగుల పీఆర్సీ పై సీఎం హామీ ఇవ్వడం సంతోషంగా ఉందని ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు బండి శ్రీనివాస్ అన్నారు.జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో పీఆర్సీ నివేదిక ఇవ్వలేదని చెప్పారు.ఆ నివేదిక ఎందుకు దాస్తున్నారో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.జీతాలు సక్రమంగా రావడం లేదన్న శ్రీనివాస్...పెన్షన్లు కూడా రెండు నెలలు పడుతోందని అన్నారు. జీపీఎఫ్, ఏపీ జీఎల్ఏ బిల్లులకు సంబంధించి 1600కోట్ల వరకు పెండింగులో ఉన్నాయని చెప్పారు.13 లక్షల మంది ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలకు సంబంధించి ఉన్న 71 డిమాండ్లకు గానూ అనేక సార్లు చీఫ్ సెక్రటరీని కలిశామన్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## యూట్యూబర్ శ్రియా మృతి

హైదరాబాద్, తొలివెలుగు:ఇటీవల సోషల్ మీడియా వేదికగా ఎంతో మంది తమ టాలెంట్‌ను చూపిస్తూ ఫేమస్ అయ్యారు.వారిలో యూట్యూబర్ శ్రియా మురళీధర్ కూడా ఒకరు.అయితే శ్రియా మురళీధర్ హోసోమవారం రాత్రి కార్డియాక్ అరెస్ట్‌కు గురై మృతి చెందారు.శ్రియా వయసు 27 ఏళ్ళు.శ్రియా అతిచిన్న వయసులో కార్డియాక్ అరెస్ట్ తో చనిపోవటం అందరిని షాక్ కు గురిచేసింది. యాంకర్ ప్రదీప్ పెళ్లి చూపులు షోలో శ్రియ మురళీధర్లో మొదటి కంటెస్టెంట్‌గా వచ్చారు. **పూర్తి కథనం..** https://tolivelugu.com/

# టాయిలెట్స్ కబ్జా.. కక్కుర్తికి పరాకాష్ట

### బస్తీలో కబ్జాగాళ్లు పార్ట్-1








హైదరాబాద్, తొలివెలుగు:

కాదేది కబ్జాకనర్హం అన్నట్లుగా హైదరాబాద్‌లో దందాలు నడుస్తున్నాయి.చిన్నపాటి బిట్ ఎక్కడ ఉన్నాకర్చీఫ్ వేసేస్తున్నారు కబ్జారాయుళ్లు.ఆఖరికిపేదల టాయిలెట్స్ కోసం కేటాయించిన స్థలాన్ని సైతం లేపేస్తున్నారు. ఎస్ఆర్ నగర్‌సంజీవరెడ్డినగర్‌కి అనుకుని 500 కుటుంబాలు జీవించే బాపునగర్ బస్తీ ఉంది.ముంబై హైవేకి హాఫ్ కిలోమీటర్ వెంబడి పొడవునా ఉంటుంది.గజం 2 లక్షలు పెట్టినా దొరకదు. 1948 నుంచి లంబాడీ కుటుంబాలు ఇక్కడ ఉంటున్నాయి.అప్పట్లో ప్రధాని ఇందిరగాంధీ నేరుగా వచ్చి40 నుంచి 60 గజాలకు పట్టాలు ఇచ్చారు.ఆనాడే గిరిజన కుటుంబాల మౌలిక వసతులను దృష్టిలో పెట్టుకొని ఖాళీ స్థలాలను వదిలారు.అయితే ఆ స్థలాలు ఇప్పుడు కబ్జాకోరుల చేతిలో చిక్కున్నాయి.టీఆర్ఎస్ సర్కార్ వచ్చిన తర్వాత టీఆర్ఎస్ నాయకుల అండ దండలతో నాన్ లంబాడీల అధిపత్యం కొనసాగుతోంది. దొంగ పత్రాలు సృష్టించడం.. ఖాళీ ప్రాంతాలను మింగేయడం కామన్ అయిపోయింది. అసలే ఇరుకైన ఇండ్లు.ఒక్కొక్కదాంట్లో 3కుటుంబాలు జీవిస్తాయి. టీబీ ఆసుపత్రి

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

**ఇక ఇదే బస్తీలో స్కూల్ స్థలం కబ్జా గురించి బస్తీలో కబ్జాగాళ్లు పార్ట్-2లో చూద్దాం**

**పేదల టాయిలెట్స్ స్థలం కబ్జా**

**260 గజాల భూమి హాంఫట్**

**కబ్జారాయుళ్లకు టీఆర్ఎస్ నేత అండ**

**ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు**

**ఆఖరికి స్కూల్ స్థలం కూడా మాయం**

## కేసీఆర్‌కు వీహెచ్ వార్నింగ్

హైదరాబాద్, తొలివెలుగు: తెలంగాణలో అంబేద్కర్ ఆలోచనలు అమలు కావడం లేదన్నారు కాంగ్రెస్ సీనియర్ నేత వీ హనుమంతరావు. ప్రజల పక్షాన ఉండే హోసర్పంచ్ పై కేసు పెట్టడం ఏంటని ప్రశ్నించారు.అధికారులని సస్పెండ్ చేయకపోతే ఛలో ఆత్మకూర్ చేపడతామని హెచ్చరించారు.రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలపై ఆధిపత్యం కొనసాగుతోందన్న ఆయన..కేసీఆర్ కి 2023లో ప్రజలు గుణపాఠం చెబుతారని అన్నారు. డిసెంబర్ 9 తరువాత ధాన్యం కుప్పల దగ్గరే ఉంటానని చెప్పారు వీహెచ్. సోనియాగాంధీ పుట్టిన రోజు తర్వాత ధాన్యంఎలా కొనరో చూస్తామని మండిపడ్డారు. ఎస్సీ, బీసీలపై దౌర్జన్యం జరుగుతోందని... తిరగబడే రోజు వస్తుందని వార్నింగ్ ఇచ్చారు. **పూర్తి కథనం..** https://tolivelugu.com/

## కూతురి కంటే..కోడలికే !



లక్నో, తొలివెలుగు: కుటుంబంలో కూతుళ్ల కంటే కూడా కోడలికి ఎక్కువ హక్కు ఉంటుందని అలహాబాద్ హైకోర్టు సంచలన తీర్పు నిచ్చింది. వారసత్వ హక్కులు అన్నీకోడలుకే ఉంటాయని స్పష్టం చేసింది.విధవరాలైన కోడళ్లను కుటుంబ వారసుల జాబితాలో చేర్చుతూ చట్టాన్ని సవరించాలని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ అంశంలో 2019 ఆగస్టు 5న ఇచ్చిన ఉత్తర్వుల్లో సవరణ చేయాలని సూచించింది.కోడలికి ఉండే హక్కుల విషయంలో వేర్వేరు రాష్ట్రాల్లో వేర్వేరు చట్టాలు ఉంటాయి. కానీ.. ఉత్తర్‌ప్రదేశ్ నిత్యవసర వస్తువులచట్టం 2016లోకోడలిని కుటుంబ సభ్యురాలిగా పేర్కొనలేదు.2019లో రాష్ట్రప్రభుత్వం కూడా కోడలు కుటుంబంలో సభ్యురాలు కాదని ఆదేశాలిచ్చింది.దీనివల్ల ఇంటికి వచ్చే కోడలు తన హక్కులు కోల్పోతుందని అలహాబాద్ హైకోర్టు అభిప్రాయపడింది. వీటపై అధ్యయనం చేసిన న్యాయస్థానం..నిజానికి కన్న కూతురి కంటేకోడలికేకుటుంబంలోఎక్కువహక్కులుఉంటాయని వెల్లడించింది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## పాపం ఒకరిది..శాపం మరొకరికి

హైదరాబాద్, తొలివెలుగు:



యాక్సిడెంట్లు, ఆర్తనాదాలు, రక్తపుమడుగులు,పేపర్‌చూసినా.. టీవీలు చూసినా..ఇవే వార్తలు. చూసేవారికే ప్రాణం పోయినట్టు ఉంటే..బాధిత కుటుంబాలకు ఎలా ఉంటుంది?ఈ పాపం ఎవరి నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతున్న తాగుబోతులదా? కఠిన చర్యలకు ఉపేక్షిస్తున్న ప్రభుత్వాలదా? నిర్లక్ష్యం ఒకరిదైతే.. దాని ఫలితం మరొకరికా? సోమవారం హైదరాబాద్‌లో జరిగిన రెండు వేరు వేరు యాక్సిడెంట్లలో నలుగురు మృతి చెందారు. ఒక ఘటనలో మృతి చెందిన ఇద్దరు వ్యక్తులుఓప్రముఖ ఆస్పత్రిలో నెలజీతానికి పని చేస్తున్నారు. వారి కుటుంబాలు వారి జీతంపైనే ఆధారపడి బ్రతుకు తున్నాయి. ఓ తాగుబోతు నిర్లక్ష్యం వారిద్దరి బలిగొంటే..వారి కుటుం బాలను ఎవరు ఆదుకుంటారు?

మరో ఘటనలో ద్విచక్ర వాహనం పై వెళ్తున్న ఇద్దరు దంపతులపైకి మద్యం మత్తులో ఉన్నవ్యక్తి కారుతో దూసుకెళ్లాడు.దీంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న దంపతులు ఈ లోకాన్ని వదిలి పోతే..ఆ కుటుంబాల ఆవేదన ఎవరు తీరుస్తారు?

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## నిమిషంలోపే.. పైలోకాలకు!

బెర్న్, తొలివెలుగు:



స్విట్జర్లాండ్ ప్రభుత్వం తీసుకున్న ఓ నిర్ణయంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.చిన్ననొప్పి కూడా లేకుండా కేవలం నిమిషం వ్యవధిలోనే చనిపోయే యంత్రం వాడకానికి అనుమతి ఇవ్వడమే ఇందుకు కారణం.సార్కో క్యాప్సూల్ అని పిలిచే ఈ యంత్రం ద్వారా అనుమతితో మనిషి తనంతట తాను చనిపోవడానికి వీలు ఉంటుంది.శవపేటికలా ఉండే దీన్ని.. లోపలఉండే వ్యక్తి కూడా ఆపరేట్ చేసేలా డిజైన్ చేశారు. అలాగే ఎక్కడికి కావాలంటే అక్కడకు మోసుకెళ్లొచ్చు.అసిస్టెడ్ సూసైడ్ కు స్విట్జర్లాండ్‌లో చట్టబద్ధత ఉంది. గతేడాది 13వందల మంది చనిపోయారు.అయితే వాళ్లంతా ఓ ఇంజెక్షన్ ద్వారా అధికారికంగా

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# వర్సిటీనా..వ్యాపార కేంద్రమా..?

హైదరాబాద్, తొలివెలుగు:

**కదంతొక్కిన ఏబీవీపీ**

**ఓయూలో ఉద్రిక్తత**

**సమస్యల పరిష్కారంపై పోరు**

**వీసీ బిల్డింగ్ ముట్టడి**

**ఏబీవీపీ కార్యకర్తల అరెస్ట్**




ఉస్మానియా యూనివర్సిటీలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వర్సిటీలోని సమస్యలను పరిష్కరించాలంటూ ధర్నా చేసిన ఏబీవీపీ విద్యార్థులను పోలీసులు అరెస్ట్ చేశారు.పలు కోర్సుల్లో ఫీజులు పెంచుతున్నట్టు తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఏబీవీపీ విద్యార్థులు నిరసనకు దిగారు.ఖాళీగాఉన్నటీచింగ్,నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని.. హాస్టల్స్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వీసీ బిల్డింగ్ ముట్టడి చేశారు. ఉచితంగా విద్యనందిచాల్సినప్రభుత్వ యూనివర్సిటీలు సైతంవిద్యను వ్యాపారంగా మార్చుకుంటున్నాయని మండిపడ్డారు. కొత్తగా వీసీ నియామకంఅయినప్రతిసారీ..యూనివర్సిటీలో మార్పువస్తుందని ఆశిస్తున్నామని.. కానీ, అందరి తీరు ఒకేలా ఉంటుందని విమర్శించారు.పరిస్థితి ఉద్రిక్తతంగా మారటంతో సమాచారం అందుకున్నపోలీసులు.. నిరసనకారులను అరెస్ట్ చేసి అంబర్ పేట్ పోలీస్ స్టేషన్ కి తరలించాలి.అయితే, సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమిస్తామని ఏబీవీపీ నేతలు హెచ్చరించారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/